ప్రజాశక్తి

సోమవారం 20 మే 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

విజయవాడలోని శ్రీశ్రీ భవన్లో సుందరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు సిహెచ్.బాబూరావు, డి.వి.కృష్ణ, డి.కాశీనాథ్ తదితరులు

గన్నవరంలోని సిపిఎం కార్యాలయంలో సుందరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు వై.వెంకటేశ్వరరావు, వై.నరసింహారావు, ఆర్.రఘు, కళ్లం వెంకటేశ్వరరావు, లక్ష్మణస్వామి తదితరులు

సమాజ మార్పుకు సుందరయ్య కృషి స్ఫూర్తిదాయకం

39వ వర్థంతిలో సిపిఎం, సిఐటియు, ప్రజా సంఘాల నేతలు

పుచ్చలపల్లి సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శమని పలువురు వక్తలు అన్నారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, పార్లమెంట్లో తొలి ప్రతిపక్ష నేత, ఆదర్శ కమ్యూనిస్టు, సిపిఎం అగ్రనేత పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సిపిఎం, సిఐటియు, కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. సభలు, సేవ కార్యక్రమాలు నిర్వహించారు. సుందరయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సమాజ మార్పుకు కమ్యూనిస్టులు పోరు నిరంతరం సాగుతుందన్నారు. సుందరయ్య జీవితం నాటికి, నేటికి, ఏనాటికీ స్ఫూర్తిగా ఉంటుందన్నారు. ప్రపంచంలో అగ్రగన్యులైన కమ్యూనిస్టు నేతల్లో ఆయన ఒకరని కొనియడారు. రాష్ట్రంలో జన్మించి దేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో కీలకపాత్ర వహించారని గుర్తుచేసుకున్నారు. పార్లమెంట్లో తొలి ప్రతిపక్ష నేతగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో మూడుసార్లు శాసనసభ్యులుగా సుందరయ్య పనిచేసి కమ్యూనిస్టు ప్రజా ప్రతినిధులు ప్రత్యేకతను రుజువు చేశారన్నారు. స్వాతంత్ర సమరంలో పాల్గొన్న సుందరయ్య... స్వాతంత్ర్యానంతరం పాలకవర్గాల విధానాలపై నిరంతర పోరు సాగించారని తెలిపారు. వీర తెలంగాణ విప్లవ పోరాటంలో నైజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేయించారని వివరించారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

ఎఎస్ఐ రమణ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న సిపి పిహెచ్‌డి.రామకృష్ణ

ఎఎస్ఐకు సిపి రామకృష్ణ నివాళులు

వార్త 2లో

తీవ్రంగా గాయపడిన ఎఎస్ఐ రమణ

మరోసారి పోలీసుల అదుపులో ఉయ్యూరు లోకేష్

వార్త మెయిన్లో

సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, చిత్రంలో బాబూరావు, కాశీనాథ్ తదితరులు

వార్తలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో

పాలకుల విధానాలతో ఉద్యమాలు ఉధృతం

- సిపిఎం రాష్ట్ర కార్యర్శి వి.శ్రీనివాసరావు
- మానికొండ సుబ్బారావు గ్రంథాలయం, తుర్లపాటి రామయ్య సాంస్కృతిక కళావేదిక ప్రారంభం

పరిష్కారమెప్పుడో?

- అపరిష్కృతంగా నిషేధిత భూముల సమస్య
- జాబితాలో 50 వేల ఎకరాలకుపైగా రైతుల భూములు
- తొమ్మిదేళ్లగా పరిష్కారానికి ఎదురు చూపులు
- రెవెన్యూలో కొరవడిన చిత్తశుద్ధి

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు పూర్తయి అధికారంలోకి ఎవరోస్తారనే ఊహాగానాల నేపథ్యంలో టిడిపి కూటమి, వైసిపి నేతల దృష్టంతా ఫలితాలపైనే ఉండిపోయింది. కానీ ఎన్నికల కోడ్ పేరుతో నిలిచిపోయిన పనులు, సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ప్రజల సమస్యలపై దృష్టి పెట్టడంలేదు. నిషేధిత జాబితాలో చేరిన తమ భూములకు ఎవరు ఎప్పుడు విముక్తి కలిగిస్తారో తెలియక జిల్లాలో వేలాది మంది రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ భూముల సమస్యను పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది

(మిగతా 2లో)

స్వాతంత్ర్య సమరయోధుడు, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తొలి పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు

పుచ్చలపల్లి సుందరయ్య

39వ వర్ధంతి సందర్భంగా

స్మారకోపన్యాసం

20 మే 2024 సోమవారం సా ॥ 6 గంటలకు

చుక్కపల్లి పిచ్చయ్య ఎ/సి ఆడిటోరియం, ఎం.బి.వి.కె. విజయవాడ.

అంశం

దేశ సమైక్యత - ఎదురవుతున్న సవాళ్లు

ఉపన్యాసకులు

శ్రీ బి.వి. రాఘవులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఛైర్మన్

అధ్యక్షులు

శ్రీ పి.మధు

ఎం.బి.వి.కె ట్రస్ట్ ఛైర్మన్

జయప్రదం చేయాలని కోరుచున్నాము.

మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం

విజయవాడ

ఎయిడ్స్ నివారణలో భాగస్వాములవుదాం

జిల్లా రెవెన్యూ అధికారి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - విజయవాడ

ఎయిడ్స్ వ్యాధిని సమూలంగా రూపుమాపడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాల్సిన అవసరం ఉందని ఎయిడ్స్ రహిత సమాజానికి కషి చేయడంతోపాటు ఎయిడ్స్ బాధిత కుటుంబాలకు అండగా ఉందామని జిల్లా రెవెన్యూ అధికారి వి.శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినోత్సవ సందర్భంగా ఆదివారం కలెక్టరేట్ వద్ద నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి కొవ్వొత్తులను వెలిగించి ఎయిడ్స్ వ్యాధితో మతి చెందిన వారికి నివాళులు అర్పించారు. అనంతరం ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనలో భాగస్వామ్యులు అవుదామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిలా రెవిన్యూ అధికారి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిని సమూలంగా రూపుమాపడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. హెచ్ఐవి పై ప్రజలలో అవగాహన కల్పించి నివారణ చర్యలు చేపట్టడమే వ్యాధి నిర్మూలనకు ఎకైక మార్గం అన్నారు. కార్యక్రమంలో డిపియం పి. కిరణ్, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ కో-ఆర్డినేటర్ ఆరవ రమేష్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పరిష్కారమెప్పుడో?

(మొదటి పేజీ తరువాయి)

డిసెంబర్లో జివో 596ను తీసుకు వచ్చినా సరిగా అమలు కావడంలేదు. అనాధీన, ఎస్సైన్డ్ భూములను క్షేత్రస్థాయిలో తహశీల్దార్ స్థాయి అధికారి పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఆ జివోలో ప్రభుత్వం పేర్కొంది. కానీ అది ఇప్పటికీ అమలుకు నోచుకోవడంలేదు.

కృష్ణాజిల్లాలో 51 వేల ఎకరాలు నిషేధిత జాబితాలో చేరాయి. ప్రభుత్వం 2016 నవంబర్లో 196 జివో తీసుకువచ్చింది. దీంతో అప్పటి నుంచి అనాధీన, 1977 పిఒటి యాక్టుకు ముందు క్రయవిక్రయాలు జరిగిన ఎస్సైన్డ్ భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. కోడూరు, నాగాయలంక మండలాల్లో రైతుల సాగులో ఉన్న అనాధీన భూములు 31 వేల ఎకరాలు, పివోటి యాక్టుకు ముందు రిజిస్ట్రేషన్లు జరిగిన మరో 12 వేల ఎకరాల ఎస్సైన్డ్ భూములు ఈ జాబితాలో చేరాయి. జిల్లాలోని ఇతర మండలాల్లో ఈ తరహాలో నిషేధిత జాబితాలో చేరిన భూములు మరో 8 వేల ఎకరాలున్నాయి. రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన ఎస్సైన్డ్ భూముల్లో ఎక్కువగా స్వాతంత్ర్య సమరయోధులకు, మాజీ సైనికులకు, రాజకీయ బాధితులకు కేటాయించిన వాటితోపాటు ప్రభుత్వ వేలంలో రైతులు కొనుగోలు చేసిన మరికొన్ని భూములు ఉన్నాయి. జివో 196 వచ్చే వరకు ఈ భూములు చేతులు మారాయి. జివో విడుదల తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది.

పంట రుణాలకు ప్రయివేటు వ్యాపారులే దిక్కు

సబంధిత రైతులు కుటుంబ అవసరాలకు భూముల క్రయ విక్రయాలు చేసుకోలేని పరిస్థితి నెలకొంది. ప్రకృతి విపత్తుల సమయంలో పంటలు నష్టపోయినా సంబంధిత రైతులకు ప్రభుత్వ సాయం అందడం లేదు. పంట రుణాలు తీసుకోవడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. దీంతో ఈ మండలాల్లోని ఎక్కువ మంది రైతులు పంట సాగు పెట్టుబడికి ప్రైవేటు రుణాలపై ఆధారపడుతున్నారు. అధిక వడ్డీలకు ప్రయివేటు వ్యాపారుల వద్ద రుణాలు తీసుకుంటున్నారు. అంతేగాక అప్పులిచ్చిన వ్యాపారులకు పంటలను అయినకాడకు విక్రయిస్తూ నష్టపోతున్నారు.

రెవెన్యూలో కొరవడిన చిత్తశుద్ధి

ఈ భూముల సమస్యను పరిష్కారానికి 2023 డిసెంబర్లో ప్రభుత్వం జివో 596ను తీసుకు వచ్చింది. అనాధీన, ఎస్సైన్డ్ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి తహశీల్దార్ స్థాయి అధికారి సమస్యను పరిష్కరించాలని జివోలో ప్రభుత్వం పేర్కొంది. అయితే ఈ జివో ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు. ఈ జివో విడుదల తర్వాత ఒక్క ఎకరం కూడా నిషేధిత జాబితా నుంచి తొలగించలేదు. ఈనేపథ్యంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా నిషేధిత జాబితాలో చేరిన తమ భూముల సమస్య పరిష్కారానికి త్వరగా చర్యలు తీసుకోవాలని సంబంధిత రైతులు కోరుతున్నారు.

పాలకుల విధానాలతో ఉద్యమాలు ఉద్భృతం

సిపిఎం రాష్ట్ర కార్యర్శి వి.శ్రీనివాసరావు

విజయవాడ కృష్ణలంకలో మానికొండ సుబ్బారావు గ్రంథాలయం, తుర్లపాటి రామయ్య సాంస్కృతిక కళావేదిక ప్రారంభం

తుర్లపాటి రామయ్య సాంస్కృతిక కళావేదిక ప్రారంభోత్సవంలో సిపిఎం నేతలు వి.శ్రీనివాసరావు, సిహెచ్.బాబూరావు, డి.కాశీనాథ్ తదితరులు

గ్రంథాలయం రూమ్‌ను ప్రారంభిస్తున్న డి.కాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడ

ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా భవిష్యత్తులో కూడా పోరాటాలు ఉధృతం అవుతాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. విజయవాడ కృష్ణలంక భ్రమరాంభపురంలో పునర్నిర్మాణం జరిగిన మానికొండ సుబ్బారావు గ్రంథాలయాన్ని వి. శ్రీనివాసరావు, తుర్లపాటి రామయ్య సాంస్కృతిక కళావేదికను విజయవాడ నగర పాలక సంస్థ స్థాయీ సంఘం మాజీ చైర్మన్ చిగురుపాటి బాబూరావు ఆదివారం ప్రారంభించారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి మాజీ కార్పొరేటర్ దోనేపూడి కాశీనాథ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నగర ప్రజలు, పార్టీ శ్రేణుల ఆనందోత్సాహాల మధ్య గ్రంథాలయం, సాంస్కృతిక కళావేదిక ప్రారంభోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా మానికొండ సుబ్బారావు గ్రంథాలయం కమిటీ కన్వీనర్ బత్తుల చిన్నారావు అధ్యక్షతన జరిగిన సభలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ గత పదేళ్ల బిజెపి- మోడీ పాలనలో దేశం అన్ని రకాలుగా నష్టపోయిందన్నారు. దేశ పరిస్థితి అత్యంత ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. విఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ చిగురుపాటి బాబూరావు మాట్లాడుతూ పట్టపగలే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేవిధంగా బిజెపి, వైసిపి, టిడిపిలు కోట్లాది రూపాయలను మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేసి, ఓట్లుకొనుగోలు చేసి, ధన రాజకీయాలు నడుపుతున్నాయని విమర్శించారు. చివరకు ప్రధాని మోడీ పోటీ చేసే వారణాసి, సిఎం జగన్, ప్రతిపక్ష నేత చంద్రబాబు పోటీ చేస్తున్న పులివెందుల, కుప్పం లాంటి చోట్లకూడా భారీ మొత్తంలో డబ్బులు పంపిణీ చేస్తూ ధన రాజకీయాలు నడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి కార్పొరేట్, ధన రాజకీయాలకు వ్యతిరేకంగా నీతి వంతమైన రాజకీయాల కోసం ప్రజల్లో చైతన్యం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆదిశగా సిపిఎం రాజీలేని పోరాటం చేస్తోందన్నారు. విజయవాడ నగరానికీ, కమ్యూనిస్టు ఉద్యమానికీ విడదీయరాని అనుబంధం ఉందన్నారు. నగరపాలక సంస్థలో కమ్యూనిస్టులు అధికారంలో ఉన్నప్పుడు నగరం అభివృద్ధి చెంది, రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని గుర్తుచేశారు. అలాగే కృష్ణలంక 22వ డివిజన్ సిపిఎం ఉద్యమానికి ఎందో చరిత్ర ఉందన్నారు. కృష్ణానది వరదల బారి నుంచి ప్రజలను కాపాడటంలో, ఇళ్ల పట్టాలు, రిజిస్ట్రేషన్ పోరాటం ఇలా అనేక పోరాటాలతో ప్రజలకు సిపిఎం వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కార వేదికగా ఈ భవనం నిలవాలని ఆకాంక్షించారు. ఈ డివిజన్ నుంచి సిపిఎం తరుపున కార్పొరేటర్‌గా ఎన్నికై మేయర్‌గా పనిచేసిన అయితా రాములు, అలాగే కోరాడ రాము, మేడా రాములు... ఇలా అనేక మంది సిపిఎం కార్పొరేటర్లుగా ఎన్నికై డివిజన్ అభివృద్ధిలో తమ వంతు పాత్ర నిర్వహించారని అన్నారు. ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా జిల్లా అధ్యక్షులు పుప్పాల కృష్ణ, మానికొండ సుబ్బారావు గ్రంథాలయ కమిటీ సభ్యులు తాతా సాంబయ్య, కాయల లక్ష్మణ, వాజా శ్రీనివాసరావు, తూబాటి తాండవకృష్ణ, కాయలకుమారి, విఎంసిలో సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు, నాయకులు వి.గురుమూర్తి, మురహరి, టి.చంద్రశేఖర్, హరినారాయణ, సాంస్కృతిక కళావేదిక నిర్మాణానికి భూరి విరాళం ఇచ్చిన తుర్లపాటి రామయ్య కుమారుడు మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. భవన పున:నిర్మాణానికి విరాళాలిచ్చి సహకరించిన దాతలను వి.శ్రీనివాసరావు, బాబూరావు అభినందించారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి అప్పన్న... సుందరయ్య విశిష్టతపై పలు గేయాలను ఆలపించారు.

ఎఎస్ఐకు సిపి నివాళులు

అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం, విజయవాడ అర్బన్

రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎఎస్ఐ రమణ మృతదేహాన్ని ఆదివారం ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ పిహెచ్‌డి రామకృష్ణ సందర్శించి నివాళులర్పించారు. విజయవాడ పటమటలోని రమణ స్వగృహం వద్ద ఉంచిన మృతదేహాన్ని సిపి రామకృష్ణ, డిసిపి హరికష్ణ తదితరులు సందర్శించారు. కొద్దిసేపు మౌనం పాటించి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను సానుభూతి వ్యక్తం చేశారు. ఎఎస్ఐ కుటుంబానికి అండగా ఉంటామని సిపి చెప్పారు. అనంతరం అధికార లాంఛనాలతో రమణ అంత్యక్రియలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్‌బి ఎడిసిపి టి.కనకరాజు, సిసిఎస్ ఎసిపి స్రవంతి రాయ్, ఎఆర్ ఎసిపి డి.ప్రసాద్, ఇన్‌స్పెక్టర్లు ఎం.సత్యనారాయణ, మోహన్ రెడ్డి, ప్రసాద్ కుమార్, లక్ష్మీనారాయణ, జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.సోమయ్య, సంఘ సభ్యులు తదితరులు పాల్గొని ఎఎస్ఐకు నివాళులర్పించారు.

పది రోజుల్లో ఉద్యోగ విరమణ చేయనున్న ఓ ఎఎస్ఐను వేగంగా వచ్చిన ఓ కారు బలితీసుకుంది. కారు ఢీకొని ఎఎస్ఐ దుర్మరణం ఎన్నికల విధులకు వెళుతుండగా ప్రమాదం పది రోజుల్లో ఉద్యోగ విరమణ చేయాల్సి ఉండగా విషాదం

ఎన్నికల బందోబస్తు విధుల్లో ఉన్న ఆయనను మృత్యువు కాటేసింది. ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం జూపూడిలోని నోవా ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలీసు పికెట్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఎఎస్ఐను కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఎఎస్ఐ దుర్మరణం పాలయ్యారు. పోలీసుల కథనం ప్రకారం... అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన ఇవిఎంలను నోవా, నిమ్రా కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచారు. ఈనేపథ్యంలో పోలీసులు అక్కడ భద్రతను కట్టుదిట్టం చేశారు. దీనిలో భాగంగా జూపూడి వద్ద, ఖిల్లా రోడ్డు వద్ద రెండు పోలీసు పికెట్లను ఏర్పాటు చేశారు. ఇవిఎంల భద్రతా విధులు నిర్వహించేందుకు శనివారం రాత్రి జూపూడి పోలీసు చెక్‌పోస్ట్ వద్దకు వెళుతూ రోడ్డు దాటుతున్న విజయవాడ సిసిఎస్ పోలీస్‌స్టేషన్ ఎఎస్ఐ ఎన్.వి.వి.రమణ (62)ను కారు ఢీకొంది. హైదరాబాద్ వైపు నుండి విజయవాడవైపు వేగంగా వెళుతున్న (టిఎస్ 07 యుఎల్ 9660) నెంబర్ గల ఎర్టిగా కారు ఢీకొట్టడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం గొల్లపూడిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఎఎస్ఐ రమణ తుదిశ్వాస విడిచారు. 10 రోజుల్లో ఉద్యోగ విరమణ చేయనున్న ఆయన రోడ్డు ప్రమాదంలో మరణించడంతో కుటుంబ సభ్యుల్లో, పోలీసుల్లో విషాదం నెలకొంది.

278.2 మిల్లీ మీటర్ల వర్షపాతం

జిల్లాలోని 19 మండలాల్లో వర్షం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

కృష్ణాజిల్లాలో వర్షం కురిసింది. జిల్లాలో 25 మండలాలకుగాను 19 మండలాల్లో వర్షం కురిసింది. గత 24 గంటల్లో (శనివారం ఉదయం 8.30 గంటల నుంచి ఆదివారం ఉదయం 8.30 గంటల వరకు) జిల్లాలో 278.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మొత్తం మండలాల్లో సగటున ఒక్కో మండలంలో 11.1 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది. అత్యధికంగా ఉంగుటూరు మండలంలో 36.2 మిల్లీమీటర్లు, పెదపారుపూడిలో 33.4, పామర్రులో 28.6, నందివాడలో 28.4, ఘంటసాలలో 24.8, చల్లపల్లిలో 23.0, అవనిగడ్డలో 15.2, గుడివాడలో 15.2 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది. మిగిలిన మండలాల్లో 15 మిల్లీ మీటర్లకన్నా తక్కువ వర్షం కురిసింది. పెడన, మచిలీపట్నం, కృత్తివెన్ను, గూడూరు, బంటుమిల్లి మండలాల్లో వర్షం కురవలేదు.

కొనకళ్లకు పేర్ని పరామర్శ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

గుండెపోటుకు గురై విజయవాడలోని రమేష్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బందరు మాజీ ఎంపి కొనకళ్ల నారాయణరావును ఆదివారం బందరు సిట్టింగ్ ఎంఎల్ఎ, మాజీ మంత్రి పేర్ని నాని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. కొనకళ్ల ఆస్పత్రిలో కోలుకుంటున్నారు.

ధన రాజకీయాలను నిలువరించాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు

మాట్లాడుతున్న వై.వెంకటేశ్వరరావు, పక్కన వై. నరసింహారావు, ఆర్. రఘు తదితరులు

ప్రజాశక్తి-గన్నవరం : సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రజలను ప్రలోబాలకు గురి చేసి అధికారం పొందడానికి రెండు ప్రధాన పార్టీలు అడ్డదారులు తొక్కాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు విమర్శించారు. ఆదివారం గన్నవరంలోని అట్లూరి శ్రీమన్నారాయణ మీటింగ్ హాలులో సార్వత్రిక ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో సిపిఎం గెలుపు కోసం పని చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో గెటు టు గెదర్ కార్యక్రమం జరిగింది. దీనికి సిపిఎం ఉంగుటూరు మండల నాయకులు టీవీ. లక్ష్మణ స్వామి అధ్యక్షత వహించారు. వై వి మాట్లాడుతూ... రాష్ట్రంలో రెండు ప్రధాన పార్టీలు డబ్బు ప్యాకేజీలు ఇచ్చి కులాల వారీగా ఓట్లు కొనుగోలు చేశాయన్నారు. సిపిఎంకు ఓటు వేసే వారిని ఆదరించి బెదిరించి ఓటు వేయకుండా చేయడానికి ప్రయత్నించిన పరిస్థితి మనం చూశామన్నారు. రెండు నెలపాటు జరిగిన ఎన్నికల కషిలో పార్టీ కార్యకర్తలు చేసిన కషి ఎనలేనిదన్నారు. ఈ ఎన్నికల్లో ఇండియా వేదికను దెబ్బ కొట్టడానికి ప్రయత్ని ంచినా తట్టుకుని నిలబడిన ఎర్రజెండా నాయకులు, కార్యకర్తలకు అభినందనలు చెప్పారు. మన పునాదులు మనం నిలబెట్టుకోవడానికి ఎన్నికల్లో పోటీ చేశామని తెలిపారు. బిజెపికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఇండియా వేదిక ఆధ్వర్యంలో పొలిటికల్ ఫైట్ జరుగుతుందని, అందులో భాగస్వాములు కావడం కోసమే గన్నవరం నియోజకవర్గంలో పోటీ చేసి ముందుకు నడిచామన్నారు. అయితే దేశంలో మరోసారి బిజెపి, రాష్ట్రంలో వైసీపీ అయినా,టిడిపి అయిన అధికారంలోకి వస్తే..మనం పోరాటాలు చేయక తప్పదన్నారు. ఎందుకంటే వీరికి ప్రజా సమస్యలు పట్టవని, జనం మీద భారాలు వేసేందుకు సిద్ధమవుతారని చెప్పారు. మళ్లీ ఎర్ర జెండా రోడ్ల మీదకు వచ్చి ఈ పాలకుల విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. దేశంలో బిజెపికి 200 ఎంపీ సీట్లు కూడా రావని సర్వేలు చెబుతున్నాయని, అది జరిగితే ప్రజల విజయంగా భావించాలన్నారు. అయితే దేశంలో నాలుగు దశల్లో పోలింగ్ తర్వాత బిజెపి వెనుకబడిందని అర్థం చేసుకుని, ఐదు, ఆరు, ఏడు దశల్లో జరిగే ఎన్నికల్లో మతాన్ని రెచ్చగొట్టి లాభం పొందడానికి చేయకూడని పనులు చేశారని ధ్వజమెత్తారు. ఒరిస్సాలో అమిత్ షా ప్రసంగం చూస్తే.. ప్రాంతీయ తత్వాలను రెచ్చగొట్టే విధంగా ఉందన్నారు. ఏ రాష్ట్రం వెళ్ళినా బిజెపికి ఓట్లు వేయండి దేశంలో మీ రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా నిలుపుతామని అబద్ధాలు చెబుతున్నారని చెప్పారు. మరోవైపు మత వైషమ్యాలను రెచ్చగొడుతున్నారని పండిపడ్డారు. పెట్టేలో జనం వేసిన ఓట్లు ఉన్నాయని, నాలుగో తేదీ తర్వాత ఎవరి భవిష్యత్తు ఏమిటో తేలుతుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ప్రధాన పార్టీలు ఇద్దరికి లైఫ్ అండ్ డెత్ కావడంతో తీవ్రమైన పోటీ జరిగిందన్నారు. ఐపాక్ సర్వే పేరుతో జగన్ గెలుస్తాడని, పీకే సర్వేలో టిడిపి కూటమి గెలుస్తుందని తెలిపారు. ఇది తెలవాలంటే నాలుగో తేదీ వరకు ఆగాలన్నారు. ప్రజలను రాజకీయంగా, కులాల వారీగా రెండు గ్రూపులుగా విడగొట్టారని,ఎవరికి వారు రాజకీయంగా లబ్ధి పొందడానికి మద్యం,డబ్బు విచ్చలవిడిగా ఖర్చుపెట్టారని చెప్పారు. ఇంత జరిగిన సిపిఎం నాయకులు కార్యకర్తలు మనోధైర్యంతో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ఎర్రజెండాకు ఓటు వేయాలని ప్రచారం చేయడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో అట్లూరి శ్రీమన్నారాయణ, ఆర్. రఘు, సిపిఎం గన్నవరం నియోజకవర్గం అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు, ఆర్థిక విశ్లేషకులు గన్నె వెంకట్రావు, సీనియర్ న్యాయవాది అనుమో లు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

వరిగడ్డి వామి దగ్ధం

ప్రజాశక్తి-చల్లపల్లి. స్థానిక దళితవాడకు చెందిన కొడాలి సురేష్ బాబు పది ఎకరాల గడ్డి వామి ఆదివారం తెల్లవారుజామున దగ్ధమైంది. అవనిగడ్డ అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సంఘటన ప్రాంతానికి చేరుకున్న అగ్నిమాపక అధికారులు సిబ్బందితో కలిసి వచ్చి మంటలను అదుపుచేశారు. మంటలు వరిగడ్డి వామికి నలువైపులా అంటుకోవటంతో మధ్యాహ్నం వరకూ సహాయక చర్యలు జరుగుతూనే ఉన్నాయి. లక్ష రూపాయలకు పైగానే ఆస్తి నష్టం జరిగినట్లు భావిస్తున్నారు. ప్రమాదానికి గల స్పష్టమైన కారణాలు తెలియాల్సి ఉంది. కావాలనే ఎవరో వరిగడ్డి వామిని అంటించి ఉంటారని అనుమానిస్తున్నారు.

సబ్సిడీపై జీలుగ విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని రైతులకు జీలుగా విత్తనాలు సబ్సిడీపై సోమవారం నుండి పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి సునీల్ తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల ఆర్బికే కేంద్రాల ద్వారా సబ్సిడీకి జీలుగ విత్తనాలను ఎకరాకు 10 కేజీల చొప్పున ఒక రైతుకు 50 కేజీలు వరకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే కౌలు రైతులకు కూడా పట్టాదారు పాస్ పుస్తకం పై అందజేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయ పనులు ప్రారంభం అవుతున్నాయి కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కొండాలమ్మను దర్శించుకున్న యాత్రికులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో వేచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు ఆదివారం వివిధ ప్రాంతాల నుండి సుమారు 25 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి వారి మొక్కుబళ్లను తీర్చుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ : శ్రీకష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఆదివారం స్థానిక బస్టాండ్ సమీపంలో పోలీస్ అవుట్ పోస్టు వద్ద ఎఎస్ఐ భాగవతి సహకరంతో నెల్లూరు జిల్లా మొగిచర్ల దత్తస్వామి ఆరాధన ఉత్సవాలు సందర్భంగా శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నవభారత్ సయ్యద్ గఫర్, కంతేటి హరిబాబు, వెంకట్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డబ్బాల్లో పెట్రోల్ అమ్మితే చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి - గుడివాడ (నందివాడ) : రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు - 2024 అనంతరం పరిణామాలలో జరుగుతున్న ఘర్షణలు, అల్లర్లు, హింసాయుత సంఘటనలను దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీల ఆదేశాల మేరకు, నందివాడ మండలంలో ఉన్న అన్ని పెట్రోల్/డీజిల్ బంకులలో విడిగా టిన్నులు/డ్రమ్ములు/బాటిల్సలలో పెట్రోల్ అమ్ముట పూర్తిగా నిషేధించడం జరిగిందని నందివాడ ఎస్ఐ చంటిబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఉన్న పెట్రోల్/డీజిల్ బంకుల యాజ మాన్యం జిల్లా అధికారుల ఉత్తర్వులు తప్పక పాటించాలన్నారు. ఉత్తర్వులను ఉల్లంఘించిన యెడల, వెంటనే బంకుల లైసెన్సులు కూడా రద్దు చేయబడునని అదేవిధముగా గ్రామాలలో చిన్న చిన్న బడ్డికొట్టులలో బాటిల్స్‌లో పెట్టి పెట్రోల్/డిజల్ అమ్ముట పూర్తిగా నేరమన్నారు.

నోటీసులు అంటిస్తున్న పోలీసులు

అటువంటి వారిపై కఠినమైన కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మండలంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అన్ని రకాల బాణాసంచా తయారీ/హెూల్ సేల్ దుకాణాల్లో కూడా బాణాసంచా సామగ్రి అమ్ముట, కొనుగోలు చేయుట నిషేధించామన్నారు.

నెంబర్లాటకు ముగింపు ఎప్పుడు..?

- మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతున్న సింగిల్ నెంబర్ లాటరీ
- బుకీలతో కొనసాగింపు
- బుగ్గిపాలవుతున్న కాపురాలు

ప్రజాశక్తి చల్లపల్లి

జూదానికి మించిన వ్యసనం మరొకటి లేదు అని పెద్దలు చెప్పిన సామెత ప్రకారం ప్రస్తుతం మహమ్మారిలా కోరలు చాస్తున్న సింగిల్ నెంబర్ లాటరీతో గ్రామీణ ప్రాంతాలలో అనేకమంది పేద కాపురాలు బుగ్గి పాలు అవుతున్నాయి.

ఒక రూపాయికి 60 రూపాయలు చెల్లిస్తామంటూ ఎరచూపి ఒక నెంబరు ఇచ్చి 99 నెంబర్లు దోచుకుంటున్నారు సింగిల్ నెంబర్ లాటరీ నిర్వాహకులు గ్రామీణ ప్రాంతాలలో బుకీలను ఏర్పాటు చేసుకొని ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం మూడు గంటల వరకు వసూలు చేస్తున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు ఆన్లైన్ ద్వారా సింగిల్ నెంబర్ వచ్చిందంటూ బుకీలకు నిర్వాహకులు సమాచారం అందిస్తారు. బుకిలు డబ్బులు కట్టిన వారికి తెలియజేసి లాటరీ గెలిచిన వారికి ఒక రూపాయికి 60 రూపాయలు చొప్పున చెల్లిస్తారు. ప్రతిరోజు లక్షల రూపాయలలో సింగిల్ నెంబర్ లాటరీ జూదం నడుస్తుంది అని సమాచారం.చల్లపల్లి కేంద్రంగా నడుస్తున్న ఈ సింగల్ నెంబర్ లాటరీ జూదంలో ఒక మండలానికి నలుగురు బుకీల ద్వారా నలుగురు వాటాదారులు ప్రతిరోజూ లక్షల రూపాయలలో వాటాలు వేసుకుని జూదాన్ని కొనసాగిస్తున్నారని తెలుస్తోంది. బుకీలు గ్రామీణ ప్రాంతాలలో ఉండే యువతీ, యువకులకు ఒక రూపాయికి 60 రూపాయలు చెల్లిస్తాం గెలిస్తే లక్షాధికారులు కావచ్చు అంటూ నమ్మించి జూదంలోకి దింపుతున్నారు. కొంతమంది యువతీ యువకులు గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువత యువకులు ఇళ్లలో వస్తూ సామాగ్రి ,భార్యల మంగళ సూత్రాలు తాకట్టులు పెట్టి మరి జూదమాడి బజారుపాలు ఆయిన సంఘటనలు ఉన్నాయి. కొందరి అండదండతో సింగిల్ నెంబర్ లాటరీ జూదం కొనసాగిస్తున్నట్లు గ్రామీణ ప్రాంతాలలో విస్తతంగా ప్రచారం కొనసాగుతోంది. గత పది సంవత్సరాల క్రితం విస్తతంగా కొనసాగిన సింగిల్ నెంబర్ లాటరీ కొంతమంది పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వ్యాపారాన్ని అరికట్టారు. మరల ప్రస్తుతం నిర్వాహకులు కొందరి అండదండలతో మండలాల వారీగా ప్రత్యేకంగా కొంతమందిని గుర్తించి వ్యాపారానికి అనధికారికంగా ఏజెంట్లను పెట్టి మరి నిర్వహిస్తున్నట్లు సమాచారం. మరి కొంతకాలం సింగిల్ నెంబర్ లాటరీ జూదం ఇలాగే కొనసాగినట్లయితే అనేక కుటుంబాలు బజారున పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి అనేది నగ్నసత్యం. చల్లపల్లి మండల కేంద్రముగా మోపిదేవి, ఘంటసాల మండలాల్లో భారీ స్థాయిలో సింగల్ నెంబర్ లాటరీ జూదం నిర్వహిస్తున్నారు. గతంలో కొంతమంది మద్దతుతో పాతుకుపోయిన నిర్వాహకులు ఒకరోజు పోలీస్ స్టేషన్ పైనే దౌర్జన్యం చేయటానికి వెళ్లి పోలీసులపై దౌర్జన్యం చేసిన ఘటన కూడా ఉంది. ఇలాంటి వైఖరి కలిగిన వాళ్లే ఇప్పుడు కూడా మరోసారి నిర్వాహకులుగా మారి సింగిల్ నెంబర్ ఆట మొదలుపెట్టారు. ఇప్పటికైనా అధికారులు సింగిల్ నెంబర్ లాటరీ జూదం అరికట్టాల్సిందిగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

గ్రంథాలయంలో యోగా తరగతులు

విజయవాడ : స్ఫూర్తి కుటుంబం ఆంధ్రప్రదేశ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బందర్‌రోడ్‌లోని ఠాగూర్ మెమోరియల్ గ్రంథాలయంలో ప్రతి ఆదివారంలా యోగా తరగతులు (5వ) యోగా ఇన్‌స్ట్రక్టర్ ప్రభాకర్, డెమోన్‌ట్రేటర్ గుణశేఖర్‌తో నిర్వహించారు. యోగా ఇన్‌స్ట్రక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక విశ్వగురువు, సైంటిఫిక్ సెయింట్, పూర్ణ గురుదేవులు గురు విశ్వస్ఫూర్తి వారు అనుగ్రహించిన ఆసన, ప్రాణాయామ, యోగ ప్రక్రియలో విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లుగా చెప్పారు. కొలిపాక మాధవ్ పిల్లలకు ఈ శిక్షణ ద్వారా చదువుల మీద ఉన్న భయం, బద్ధకం తగ్గించి, ఏకాగ్రత పెంచుకోవచ్చని చెప్పారు. స్ఫూర్తి కుటుంబం ట్రస్టీ చొప్పరపు నారాయణరావు ప్రస్థాన సాధనతో ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి చేరవచ్చని గురుదేవులు గురు విశ్వస్ఫూర్తి వారు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి రమాదేవి, స్ఫూర్తి కుటుంబం వాలంటీర్స్, శిక్షణకులు 30 మంది పాల్గొన్నారు.

పెట్రోలు బంకు డీలర్లతో మాట్లాడుతున్న సిఐ

బాటిళ్లలో పెట్రోలు విక్రయించొద్దు

సిఐ చంద్రశేఖర్

ప్రజాశక్తి - కంచికచర్ల : సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు బాటిళ్లు, కంటైనర్లలో, ఇతర ఏ పద్ధతుల్లో లూస్ పెట్రోల్ విక్రయించొద్దని పెట్రోల్ బంక్ డీలర్లకు నందిగామ రూరల్ సిఐ చంద్రశేఖర్ ఆదేశించారు. కంచికచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని పెట్రోల్ బంక్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు లూస్ పెట్రోల్ విక్రయించకుండా నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఉల్లంఘించి నిబంధనలకు విరుద్ధంగా లూస్ పెట్రోల్ విక్రయించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా కస్టమర్ దారిలో బండి ఆగిపోయిందని బాటిల్ తీసుకువచ్చి పెట్రోల్ కొట్టమంటే బంకు సిబ్బందిని ఇచ్చి కస్టమర్‌కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దగ్గరుండి పెట్రోల్ పోసి రావలసిందిగా బంక్ యాజమానులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో కంచికచర్ల ఉమెన్ ఎస్ఐ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తక పఠనం

విజయవాడ : చిత్ర రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థులచే పుస్తక పఠనం, చదివిన నీతి కథలు చెప్పించారు. తదుపరి రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ టి.సుబ్బన్న జి.కె.శిక్షణ ఇచ్చారు. రిటైర్డ్ లెక్చరర్ బి.సావిత్రి నీతి కథలు చెప్పారు. అనంతరం యోగా, ధ్యానం, డాన్స్, చెస్, మోక్ష పటం, క్యారమ్స్, డాన్స్ తదితర ఆటలు ఆడించారు. గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు దోహదం చేస్తాయని అన్నారు. పుస్తక పఠనం తో విద్యార్థులలో మేథోశక్తి పెరుగుతుందని అన్నారు. ఏకాగ్రత వల్ల పిల్లలు వారి మనస్సు బాగా అన్వేషించడానికి, కొత్త ఆలోచనలతో ముందుకు రావడానికి సహాయ పడుతుందని, వారి మెమరీ పవర్ కూడా పెరుగుతుందని అన్నారు. విద్యార్థులకు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారని అన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా సింగ్ నగర్ 58వ డివిజన్ కృష్ణా హోటల్ సెంటర్ వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

భవిష్యత్తరాలకు సర్దార్ స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: సర్దార్ సామినేని విశ్వనాథం జగ్గయ్యపేట అభివృద్ధి, అందించిన సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని వైఎస్ఆర్‌సిపి నేతలు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను స్వగృహంలో ఆదివారం దివంగత జగ్గయ్యపేట మాజీ సర్పంచ్ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను తండ్రి కీర్తిశేషులు సర్దార్ సామినేని విశ్వనాథం జయంతి సందర్భంగా విశ్వనాథం చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సర్దార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

అన్నవరం సత్యనారాయణ స్వామికి పట్టువస్త్రాలు సమర్పణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం, అన్నవరం, తూర్పు గోదావరి జిల్లాలో వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవాలు -2024 సందర్భంగా ఆదివారం స్వామివారికి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం, ఇంద్రకీలాద్రి తరపున రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ సత్యనారాయణ చేతుల మీదుగా పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వీరు ఆలయ అర్చక బృందంతో కలిసి అన్నవరం దేవస్థానం చేరుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి (అన్నవరం) శ్రీ రామచంద్ర మోహన్ ఆలయ మర్యాదలతో మంగళవాయిద్యాల నడుమ స్వాగతం పలికి వీరు శ్రీ సత్యనారాయణ స్వామివారి, అనంత లక్ష్మి సత్యవతి దేవి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం తరపున స్వామి వారికి, అమ్మవారికి పట్టు వస్త్రాలు కమిషనర్ చేతుల మీదుగా సమర్పించారు. అనంతరం అన్నవరం సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం వేదపండితులు వీరికి వేద ఆశీర్వచనం చేశారు.

పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న దృశ్యం

కార్యనిర్వహణాధికారి (అన్నవరం) వీరికి స్వామివార్ల శేషవస్త్రాలు, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి బి.వెంకటరెడ్డి, వైదిక సిబ్బంది మారుతీ యజ్ఞనారాయణ, బృందం, వేదపండితులు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో భార్యాభర్తలు మృతి

ప్రజాశక్తి - గంపలగూడెం : షార్ట్ సర్క్యూట్‌తో భార్యా భర్తలు మృతిచెందిన సంఘటన గంపలగూడెం పడమట దళితవాడలో ఆదివారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం... గోరంట్ల తిరుపతయ్య (కొలుగైత) ఇంటికి (రేకుల షెడ్డు) ఏర్పాటయి ఉన్న సర్వీస్ వైరుకు దగ్గరగా, బట్టలు వేసుకునే (జివై) వైరు ఉంది. ఈ పరిస్థితుల్లో బట్టలు తీసేందుకు ప్రయత్నించిన జమలమ్మ(48) వైరు పట్టుకోగానే విద్యుత్ షాక్‌తో కింద పడిపోయింది. గమనించిన భర్త తిరుపతయ్య (52) కూడా షాక్‌కు గురికావడంతో ఇద్దరూ అక్కడికక్కడే మతి చెందారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతమంతా విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతులకు ఇద్దరు కుమార్తెలున్నారు. ఒక కుమార్తెకు వివాహం అయ్యింది. గంపలగూడెం ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ మృతదేహాలను సందర్శించి పోస్టు మార్టం

నిమిత్తం తిరువూరు ప్రభుత్వాస్పత్రికి తరలించనున్నట్లు తెలిపారు.

దుర్గమ్మ దర్శనానికి క్యూ లైనులో యాత్రికులు

దుర్గమ్మ దర్శనానికి విశేషంగా యాత్రికులు

ప్రజాశక్తి, వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనార్థం ఆదివారం కావటంతో అమ్మవారి దర్శనార్థం యాత్రికులు విశేషంగా విచ్చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు ఆలయ అధికారులు ఏర్పాట్లును పరిశీలిస్తున్నారు...నిత్య ఆర్జిత సేవలైన శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, శ్రీచక్రనవావరణార్చన, చండీ హోమం, శాంతి కళ్యాణం మరియు ఇతర సేవల యందు విశేషముగా పాల్గొని, శ్రీ అమ్మవారిని, స్వామివారిని దర్శించుకున్నారు.

మృతదేహాన్ని సందర్శించిన ఎంఎల్ఏ

సన్నీ మృతికి సంతాపం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ చందమామ పేటలో నివసిస్తున్న ప్రముఖ ఎలక్ట్రీషియన్ వేమవరపు ఆనంద్ కుమారుడు సన్నీ (26) శనివారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందాడు. ఆదివారం మధ్యాహ్నం నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు ఆనంద్ కుటుంబాన్ని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నందిగామలోని ఎలక్ట్రీషియన్ వర్కర్స్, ప్రముఖులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంతిమయాత్రలో పాల్గొని కుటుంబానికి సంతాపం తెలిపారు.

కొనసాగుతున్న గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ సంచాలకులు ఆదేశాలు మేరకు ఆదివారం జగ్గయ్యపేట పట్టణంలోని గ్రేడ్ 1 శాఖ గ్రంథాలయం లో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులచే పుస్తక పఠనంలో భాగంగా కథలు, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు చదివి అనంతరం ఉపాధ్యాయుడు పర్సా లక్ష్మణరావు జాతీయ పతాకం పై విద్యార్థులు అవగాహన కల్పించి విద్యార్థులు జాతీయ పతాకాలతో దేశభక్తి గీతాలు ఆలపిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఆలేటి ప్రభ మరియు శ్యామల,సత్యావతి పాల్గొన్నారు.

గ్రంథాలయంలో కార్యక్రమాలు...

పేదల ఆశాజ్యోతి సుందరయ్య

• పలుచోట్ల 39వ వర్ధంతి కార్యక్రమాలు • పూలమాలలు వేసి నివాళి

సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు తదితరులు

పేదల ఆశాజ్యోతి, ప్రజల మనిషి పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల సిపిఎం జెండాలు ఆవిష్కరించి ఆయన చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమర యోధునిగా, ఆంధ్ర కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థా పకునిగా విశాలాంధ్ర నిర్మాతగా, కార్మిక నాయకుడిగా, పీడిత జనోద్ధరణకై పాటుపడిన త్యాగశీలి అమరజీవి పుచ్చల పల్లి సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు.

ప్రజాశక్తి- గన్నవరం : పేద ప్రజల కోసం పోరాడిన పుచ్చలపల్లి సుందరయ్య, అట్లూరి శ్రీమన్నారాయణ జీవితం ఎంతో ఆదర్శమని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం గన్నవరంలో సుందరయ్య, శ్రీమన్నారాయణ వర్ధంతి కార్యక్రమం జరిగింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. రఘు, తదితరులు పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఇరువురు నాయకులకు గన్నవరం నియోజకవర్గంలో ఎంతో అనుబంధం ఉందని గుర్తు చేశారు. వారి ఆశయాల బాటలో నాయకత్వం నడుస్తుందన్నారు. **ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శవంతంగా తీసుకుని పని చేయలని సిపిఎం సీనియర్ నాయకులు ఎస్.ధనుంజయరావు పిలుపు నిచ్చారు. సుందరయ్య 39 వ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దనుంజయరావు మాట్లాడుతూ నీతి,నిజాయతీ, నిబద్దతలే ప్రామాణికంగా పని చేసిన వ్యక్తి సుందరయ్య అని కొనియాడారు. అప్పట్లోనే రాజకీయ పార్టీల నేతలు సుందరయ్య ను ఆదర్శంగా తీసుకుని పనిచేశారని గుర్తు చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి బురా సుబ్రమణ్యం,సభ్యులు సి హెచ్ రాజేష్,టి.చంద్ర పాల్ మాట్లాడిన ఈకార్యక్రమంలో పార్టీ సభ్యులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** నమ్మిన సిద్ధాంతాల కోసం జీవితాన్ని పణంగా పెట్టిన మహెూన్నత వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం కృష్ణాజిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.రఘు అన్నారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవన్‌లో పార్టీ సీనియర్ నాయకుడు నీలం మురళీకృష్ణారెడ్డి అధ్యక్షతన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సభను నిర్వహించారు. తొలుత సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతం కోసం, పేద ప్రజల అభ్యున్నతి కోసం తన కుటుంబాన్ని, జీవితాన్ని సైతం త్యాగం చేసిన వ్యక్తి సుందరయ్య అన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి, సిఐటియు నాయకులు టి.లక్ష్మణరావు, ఐద్వా కార్యదర్శి పి రజనీ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి ఆర్ కొండ, సిపిఎం నాయకులు చంద్రగిరి శివనాగమల్లేశ్వరరావు , నాయకులు బొంతు వెంకటేశ్వరరావు, జి గోపాల్, బివి అరుణ, ప్రజాసంఘాల నాయకులు, ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మత్తి ఉపేంద్ర, మోహిద్దీన్ బాషా, మహదేవ ఆదినారాయణ, అన్నమనేడి వెంకట రమణ, టైలర్స్ యూనియన్ నాయకులు లాజర్, మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు జిఎన్ఎస్ కుమారి, సిఐటియు పట్టణ అధ్యక్షురాలు డి ఆదిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** సుందరయ్య వర్ధంతిని మోపిదేవి లో సిపిఎం నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల సిఐటియు కార్యదర్శి రాజశేఖర్, మండల సిపిఎం కార్యదర్శి బండి ఆదిశేషు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. **పెనమలూరు :** తాడిగడప మున్సిపాలిటీ, యనమలకుదురు, పోరంకిలలో సిపిఎం కార్యాలయాల వద్ద సుందరయ్య చిత్రపటాలకు పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణాజిల్లా సిపిఎం కార్యదర్శి. వై నరసింహారావు మాట్లాడుతూ సుందరయ్యలాంటి మహానుభావులు నడిపిన పార్టీలో మనందరం పనిచేయడం ఎంతో గర్వకారణం అని, ఎన్ని కష్టాలు వచ్చినా ప్రజల పక్షాన ఉండి పోరాటం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పాడ త్రిమూర్తులు, నార్ని వెంకటరావు, అన్నవరపు శ్రీనివాసరావు, పి లక్ష్మీనారాయణ, మరిదు భాస్కరరావు, పి సత్యనారాయణ, అమరయ్య శాస్త్రి, గోపిరెడ్డి, ఉయ్యూరు వెంకట్రావు, సిహెచ్ రాంబాబు, వి సోమశేఖర్, సిహెచ్ మోహన్, పోతులూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు. **పామర్రు :** సుందరయ్య వర్ధంతి పామర్రు సిపిఎం కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ప్రజానాట్య మండలి కళాకారులు సుందరయ్య జీవిత చరిత్రపై గీతాలాపనలు చేశారు. పామర్రు ప్రముఖ వైద్యులు పి సురేష్ చంద్రారెడి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం పామర్రు మండలం కన్వీనర్ ఒడుగు గంగాధర్ ప్రసాద్ అధ్యక్షతన సభ జరిగింది. బరిగెల భీమేశ్వరరావు, చాట్ల రాంబాబు, లక్ష్మణ్, ముళ్ళపూడి విల్సన్, కాటూరు నాగభూషణం, యార్లగడ్డ శ్రీనివాసరావు, ప్రజానాట్యమండలి కళాకారులు ఆదిశేషు, రామస్వామి, నరసింహారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లిలోని గుండా బత్తుల ఆంజనేయులు స్మారక భవనంలో సుందరయ్య వర్ధంతి సభ సిపిఎం బంటుమిల్లి మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆర్‌సి పి రెడ్డి పాల్గొని మాట్లాడారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, లంకదాసుల అజయ్ గోష్, పొదిలి వెంకన్న, నాగిశెట్టి కష్ణ, వై రాంబాబు, లంకదాసుల సుజాత, రైతు సంఘం నాయకులు సుజ్ఞానం జనార్దన్‌రావు, వంగలరాజు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్ జంక్షన్) :** స్థానిక పెరికిడు వంతెన వద్ద సుందరయ్య చిత్రపటానికి ఎంత వీర వెంకట సత్యనారాయణ పూలమా లలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు బాపులపాడు మండల కార్యదర్శి నల్లి ఆంజనేయులు మాట్లాడారు. బత్తుల రాంబాబు, బాల ద్ద నాగరాజు, దీవెన కుమార్, సిమెంట్ మూరా వెంకన్న ప్రసాదు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** సిపిఎం కంకిపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయం వద్ద సుందరయ్య వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా సిపిఎం జెండాను సీనియర్ నాయకులు వి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. శివశంకర్ అధ్యక్షతన జరిగిన సభలో నాయకులు నాంచారయ్య, సిపిఎం సీనియర్ నాయకులు వేమూరి నాగేశ్వరరావు, సిపిఎం కంకిపాడు మండల కార్యదర్శి తాడంకి నరేష్ సిపిఎం మండల కమిటీ సభ్యులు జి కుమారి, పి దుర్గారావు, వి జాన్ మోజెస్, రవి,ఎం శ్రీనివాసరావు, పి నాగేశ్వరరావు, పి సాంబశివరావు దివ్య ప్రశాంతి, ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు. అలాగే కంకిపాడు మండలం ఉప్పులూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు చిక్కవరపు వెంకట రెడ్డయ్య ఆధ్వర్యంలో సుందరయ్య వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మంచాల చంటిబాబు, శాఖ కార్యదర్శి మురళి, సిపిఎం నాయకులు రమేష్, సత్యం,సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఉయ్యూరు :** అమరజీవి ప్రజల మనిషి పుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతి పురస్కరించుకొని ఆదివారం ఉయ్యూరులో మానికొండ సుబ్బారావు సూర్యవతి శ్రామిక భవనంలో నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాల సిపిఎం పార్టీ సీనియర్ సభ్యులు అట్లూరి రామచంద్రరావు వేసి నివాళులర్పించారు. సిపిఎం ఉయ్యూరు పట్నం కార్యదర్శి బి రాజేష్, సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు పి లక్ష్మణరావు, బి కీర్తి ఎస్.కె ఇస్మాయిల్, నిమ్మది గోపాల్, బుల్లియ సీనియర్ నాయకులు అన్నె సుబ్బారావు, మురళి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి చల్లపల్లి :** స్థానిక శ్రామిక గుంటూరు బాపనయ్య భవనంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుతగా సిపిఎం సీనియర్ నాయకులు కలపాల దావీదు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా అధ్యక్షతన జరిగిన సభలో మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు మాట్లాడారు. సభ ప్రారంభానికి ముందు ప్రజానాట్యమండలి కళాకారుడు నందేటి శ్రీనివాస్ ఆలకించిన విప్లవ గీతాలు కార్యకర్తను ఆకట్టుకొన్నాయి. ఈ సభలో మాతంగి లక్ష్మయ్య, లంకపల్లి సత్యం, గోళ్ళ సాంబశివరావు, బళ్ళా వెంకటేశ్వరరావు, పెయింటర్ బాబు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. **ప్రజాశక్తి చల్లపల్లి (మొవ్వ) :** సుందరయ్య 39 వ వర్ధంతిని మొవ్వ మండల సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. మండల పరిధిలోని కాజ శివారు మందపాలెంలో సిపిఎం స్థూపం ఆవిష్కరణానంతరం సుందరయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. మండల కార్యదర్శి బొల్లా సుబ్రహ్మణ్యం పతాకావిష్కరణ చేశారు.జిల్లా సిపిఎం కమిటీ సభ్యులు శీలం నారాయణరావు, మొవ్వ,కాజా శాఖ కార్యదర్శిలు కాకి రాజశేఖర్, కొడాలి కరుణాకర్ రావు, పార్టీ నాయకులు సిహెచ్ సుబ్రహ్మణ్యం, బండి గోపాలరావు, మురహరి రెడ్డి, గ కోడాలి శ్రీనివాసరావు, గ్రామ ప్రముఖులు మట్టా భాస్కరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** వల్లూరుపాలెం లో సుందరయ్య చిత్రపటానికి జుజ్జువరపు యోసేపు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఖాసీం బాబు, వంద్రు నాగేశ్వరావు, వల్లూరుపాలెం పార్టీ శాఖ బాద్యుడు ఏమినేని లేలిన్ బాబు, తోట్లవల్లూరు శేఖ బాద్యులు ఈడ్పుగంటి డేవిడ్ రాజు, సింహద్రి రాంబాబు తదితరులు పాల్గొని సుందరయ్యకు నివాళి అర్పించారు.

బాపులపాడు మండలంలో...

కంకిపాడులో...

మోపిదేవిలో...

మొవ్వలో...

పామర్రులో...

తోట్లవల్లూరు మండలంలో...

ఉయ్యూరులో...

గుడివాడలో...

మచిలీపట్నంలో..

బంటుమిల్లిలో...

చల్లపల్లిలో...

వాడవాడలా సుందరయ్య వర్ధంతి

ఆయా డివిజన్లలో సిపిఎం, సిఐటియు, ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పీడిత ప్రజల ఆశాజ్యోతి, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. సిపిఎం శ్రేణులతో పాటు సిఐటియు అనుబంధ ముఠా, ఆటో, హాకర్స్, బిల్డింగ్ వర్కర్స్, మునిసిపల్ తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వాడ వాడలా సుందరయ్య వర్ధంతి కార్యక్రమాలు విస్తృతంగా జరిగాయి.

ప్రజాశక్తి - విజయవాడ : ముఠా, హాకర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బీసెంట్ రోడ్డు, అన్సారీపార్కు సెంటర్, అలాగే సింగ్‌నగర్ 61, 62 డివిజన్లలో జరిగిన సుందరయ్య వర్ధంతి కార్యక్రమాల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ పాల్గొని సుందరయ్య చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్, మధురానగర్, దుర్గాపురం, సత్యనారాయణపురం, ముత్యాలంపాడు, కస్తూర్బాయిపేట, ఆలీభేగ్ స్ట్రీట్, 30వ డివిజన్ దేవినగర్, 32వ డివిజన్ అయోధ్య నగర్, సింగ్‌నగర్ 60వ డివిజన్ నుంచి 64వ డివిజన్ పరిధిలో ఉన్న వాంబేకాలనీ, జంధ్యాల దక్షిణామూర్తి నగరపాలక సంస్థ సెంటర్, ప్రకాష్ నగర్, ప్రకాష్‌నగర్ ఎ-1 టీ స్టాల్, సుందరయ్యనగర్,కండ్రిక తదితర ప్రాంతాల్లో సుందరయ్య వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. చిగురుపాటి బాబూరావు మాట్లాడుతూ...సుందరయ్య స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్య పరిచి, వారిని పోరాటాల వైపు మళ్లించే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. దోనేపూడి కాశీనాద్, సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు తదితరులు మాట్లాడారు. నియోజకవర్గంలోని ఆయా డివిజన్లలో జరిగిన కార్యక్రమాల్లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె శ్రీదేవి, సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు కె దుర్గారావు, టి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు. **విజయవాడ :** కృష్ణలంక 21వ డివిజన్ బియ్యం కొట్ల బజార్‌లోని సిపిఎం కార్యాలయం, సత్యంహోటల్, మణిహోటల్, కల్పనా ప్రింటర్స్ రోడ్డు, రణదివెనగర్ ఏరియాలోని రెండు సెంటర్లలో పార్టీ ఆఫీసు సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో సుందరయ్య చిత్రపటానికి ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఐస్ ఫ్యాక్టరీ సెంటర్లోలో వై.కృష్ణ , సుందరయ్య నగర్ ఆఫీస్ సెంటర్‌లో 500 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. కోటిరెడ్డి ఆధ్వర్యంలో వంద మందికి మజ్జిగ పంపిణీ జరిగింది. కెవిపిఎస్ నాయకులు పాల్గొన్నారు. 21వ డివిజన్ సిపిఎం ఆఫీసు వద్ద జరిగిన కార్యక్రమానుద్దేశించి ఆపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ...సుందరయ్య స్ఫూర్తితో కమ్యూనిస్టు ఉద్యమ బలోపేతానికి సిపిఎం శ్రేణులు కలిసి కట్టుగా కృషి చేస్తాయన్నారు. 21, 17,18 డివిజన్ల సిపిఎం, సిఐటియు, ఇతర ప్రజాసంఘాల నాయకులు కోరాడ రమణ, కె శివాజీ, తదితరులు పాల్గొన్నారు. **విజయవాడ అర్బన్ :** సిపిఎం మొగల్‌రాజపురం డివిజన్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. మొదల్‌రాజపురంలోని సిపిఎం కార్యాలయం వద్ద పార్టీ సానుభూతిపరుడు, ప్రముఖ వైద్యులు డాక్టర్ పిన్నమనేని కృష్ణారావు సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు,. తూర్పు సిటీ కమిటీ బాధ్యులు మురహరి పర్యవేక్షణలో కార్యక్రమాన్ని నిర్వహించారు. మొగల్‌రాజపురం బందెలదొడ్డి వద్ద జరిగిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కుందేటి సత్యనారాయణ సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ మొగల్‌రాజపురం శాఖా కార్యదర్శి శేషు కుమారి తదితరులు పాల్గొన్నారు. నిమ్మతోట సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో సీనియంర్ నాయకులు సుందరయ్య వర్ధంతి సందర్భంగా పి.శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగను పంపిణీ చేశారు. పార్టీ నగర కమిటీ సభ్యులు రావులూరి శ్రీనివాసరావు, పాల్గొన్నారు. మోడరన్ అకాడమి చైర్మన్ సుంక పాపారావు ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. పటమట ఈ సేవా కేంద్రం వద్ద 14వ డివిజన్ కార్యదర్శి బి.రవీంద్ర ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో తొలుత సుందరయ్య చిత్రపటానికి ఎన్‌టిఆర్ జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులు పి.కృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. నగర నాయకులు వి.గురుమూర్తి, సిఐటియు నగర అధ్యక్షులు వి.బి. రాజు, బి.బెనర్జీ, వై.ఏడుకొండలు, ఎస్.వేణు గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. తోటవారి వీధిలో సుందరయ్య చిత్ర పటానికి పార్టీ నాయకులు కె. నాంచారయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. పటమటలంక 9వ డివిజన్ శాఖ కార్యాలయం వద్ద సుందరయ్య వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్ర పటానికి సిపిఎం పార్టీ జిల్లా సభ్యులు పి.కృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. **వన్‌టౌన్ :** పశ్చిమ నియోజకవర్గం సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో సుందర్య 39వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు డివిజన్లలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు.) ఆధ్వర్యంలో 37వ డివిజన్ కాళేశ్వరరావు మార్కెట్ సెంటర్‌లో కార్మికులు నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం ఫ్లోర్ లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ ప్రజలందరికీ పని, విద్య, వైద్యం, ఇల్లు కష్టానికి తగిన ఫలితం అందించే పాలన వస్తేనే దేశం, రాష్ట్రం, ప్రజల అభివృద్ధి అవుతారని, అందుకు సుందరయ్య చూపిన మార్గమే అనుసరించాలని తెలిపారు . నీతివంతమైన రాజకీయాల కోసం సుందరయ్య మార్గం. దేశ లౌకిక వ్యవస్థ పరిరక్షణకై, రాష్ట్రాల హక్కుల పరిరక్షణ సుందరయ్య ఆశయ సాధనతో ఘనమైన నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఉయ్యాలకొండ. లక్ష్మి, సుబ్బారావు, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు. 51వ డివిజన్ ఆంజనేయవాగు సెంటర్‌లో మట్టి, లిఫ్ట్, కటింగ్ సిఐటియు ఆధ్వర్యంలో, నెహ్రూ బొమ్మ సెంటర్‌లో సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి వర్గ సభ్యుడు కె. సూరిబాబు ఆధ్వర్యంలో సుందరయ్య వర్ధంతి కార్యక్రమం జరిగింది. వాగు సెంటర్‌లో సిఐటియు నాయకులు ఎ. వెంకటేశ్వరరావు, నెహ్రూ బొమ్మ సెంటర్‌లో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి. కృష్ణ పాల్గొని సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నోటు పుస్తకాలు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లింగయ్య, గొలుసుల రాజు, పాల్గొన్నారు. 50వ డివిజన్ అరుణా కాన్వెంట్ సెంటర్‌లో అలాగే ఖాదర్ సెంటర్‌లో జరిగిన సుందరయ్య వర్ధంతి కార్యక్రమంలో 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం. కొండా రెడ్డి, గాదె సుబ్బారెడ్డి, రాజు, దుర్గారావు పాల్గొన్నారు. వన్‌టౌన్ శంకర్ కేఫ్ సెంటర్‌లో సిఐటియు పశ్చిమ సిటీ అధ్యక్షులు జి. వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎ.వెంకటేశ్వరరావు పాల్గొని సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. 40, 45 డివిజన్ సిపిఎం కమిటీల ఆధ్వర్యంలో సితార సెంటర్లో సుందరయ్య 39వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. సిపిఎం పశ్చిమ నగర కమిటీ కార్యదర్శి బి సత్యబాబు. 40వ డివిజన్ సెక్రెటరీ ఏ సీను, సీనియర్ నాయకులు బి పుల్లారావు, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు. 34, 35 డివిజన్‌లలో, మ్యాంగో మార్కెట్లో సిఐటియు ఆధ్వర్యంలో వించిపేట నైజాంగేట్ సెంటర్లో, 49వ డివిజన్లో నిర్వహించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వైసిపి కాలనీలో సుందరయ్య వర్ధంతి జరిగింది. **రెడ్డిగూడెం :** కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత, స్వాతంత్ర్య సమరయోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు రెడ్డిగూడెం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ పాములపాటి సత్యనారాయణ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. సిపిఎం మండల కార్యదర్శి జంగా వెంకటరెడ్డి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ చాట్ల విజయకుమార్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో సిపిఎం సీనియర్ నాయకులు మద్ది రెడ్డి మాధవరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కష్టారెడ్డి, అప్పిరెడ్డి, బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడవర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **చందర్లపాడు :** స్థానిక సుందరయ్య భవనంలో సుందరయ్య గారి 39వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చనుమోలు సైదులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి అరిగెల చిన్న శ్రీనివాసరావు, వేల్పుల తదితరులు పాల్గొన్నారు. **వీరులపాడు :** వీరులపాడు దొడ్డదేవరపాడు జుజ్జూరు గ్రామాల్లో సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ మాట్లాడుతూ అధ్యక్ష దక్షిణ భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో కామ్రేడ్ సుందరయ్య కీలక పాత్ర పోషించాలని వ్యవసాయ కార్మికు కనీస వేతనాల కోసం గ్రామ గ్రామాన పేదల ఐక్యం చేసి కూలి వేతనాలు సాధించడంలో సుందరి సేవలు మరువలేమని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి పొట్టి కొండ పార్థసారథి మల్లికంటి బాబు ప్రసాదు సిపిఎం నాయకులు లాల్ అహ్మద్ గౌస్ సుందరయ్య మంగళపెడు సుందర్రావు, తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డివిఆర్ కాలనీ 18వ వార్డులో ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నందిగామ కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడారు. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం, బచ్చలకూరి లాజర్, షేక్ హుస్సేన్, సైదా, తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** నూజివీడురోడ్‌లోని స్థానిక గాంధీ గ్రంథాలయం, మండలంలోని పుల్లూరు, చంద్రగూడెం, గణపవరం, మంగాపురం తదితర గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రావురి రమేష్ బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్లు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ప్రతి ఒక్క రాజకీయ నాయకులకు ఆదర్శం కావాలని, నేటి యువతరానికి ఆయన ఒక స్ఫూర్తిదాయకమన్నారు. శ్రీరాం ముఠావర్కర్ యూనియన్ మైలవరం అధ్యక్షులు మారేశ్వర రావు, శ్రీనివాస్, సిపిఎం నాయకులు పౌలు, ఇసాక్, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు జ్యోతి, పూర్ణ, తదితరులు పాల్గొన్నారు. **కంచికచర్ల :** స్థానిక సిపిఎం కార్యాలయంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట కళ్యాణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సుందరయ్య చిత్ర పటానికి సిఐటియు మాజీ నాయకులు షేక్ షఫాతుల్లా పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బెజ్జం భూషణం. ఎస్ఎఫ్ఐ నాయకులు షేక్ జాహిదా, విమలారావు, కుమారి తదితరులు పాల్గొన్నారు. **వత్సవాయి :** వత్సవాయిలో రాము అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. సిపిఎం సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, మండల కమిటీ సభ్యులు మండే పూడి తదితరులు పాల్గొన్నారు. **పెనుగంచిప్రోలు :** మండల కేంద్రంలోని సిఐటియు, సిపిఎం మండల కార్యాలయాల వద్ద సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి దారా నాగేశ్వరరావు, సీనియర్ నేత గజ్జి పెద్ద రాజు, బాబు, కొండలు, అంకుల్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. **గంపలగూడెం :** స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడు గువ్వల సీతారామిరెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సుందరయ్య చేసిన సేవలను కొనియాడారు. కనుమూరులో చెరుకు వీరారెడ్డి ఆధ్వర్యంలో, ఊటుకూరులో ఎన్.జె.చారి ఆధ్వర్యంలో ఈ వర్ధంతి ఆయా కార్యక్రమాల్లో వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళు లర్పించారు. **ఇబ్రహీంపట్నం :** ఆరు పంపులు సెంటర్‌లో సుందరయ్య చిత్రపటానికి శివ, వై.వెంకటేశ్వరరావు వేసి నివాళులర్పించారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం కొండపల్లి టౌన్ కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కొండపల్లి శాఖ -1 కార్యదర్శి చింతల శివ, నాయకులు బడిషా వెంకటేశ్వరరావు, ఇర్లా కొండలరావు, వెనిగెళ్ళ మురళి మెహన్, వై.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పెనమలూరు : యనమలకుదురులో సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. సిపిఎం నాయకులు కాసిం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం నాయకులు శ్రీరాములు ఒకటో శాఖ సెక్రెటరీ షేక్ బాబు పల్లా చిన్న పాపారావు వసంతరావు తదితరులు పాల్గొన్నారు. **ఏ.కొండూరు :** మండలం చీమలపాడు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు, గ్రామ కార్యదర్శి పానం ఆనందరావు, అమ్మిరెడ్డి, పి.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సింగ్‌నగర్‌లో సుందరయ్య 39వ వర్ధంతి

ప్రజాశక్తి అజిత్ సింగ్ నగర్ : సెంట్రల్ సిటీ సింగ్ నగర్ సిపిఎం ఆధ్వర్యంలో కృష్ణ హోటల్ సెంటర్ వాంబే కాలనీ శాంతినగర్ ప్రకాష్ నగర్ రాజరాజేశ్వరి పేట ఎల్ బి ఎస్ నగర్ లో సుందరయ్య 39వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబురావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుచ్చపల్లి సుందరయ్య కమ్యూనిస్టు నాయకుడు రైతన్న పోరాట వీరుడు స్వతంత్ర సమరయోధుడు అనేక ఉద్యమంలో పాల్గొన్న వ్యక్తి అని అన్నారు. పార్లమెంటులో మొట్టమొదటి ప్రతిపక్ష నాయకుడుగా పార్లమెంటు సభ్యులుగా గన్నవరం నుండి మూడుసార్లు శాసనసభ్యులుగా పనిచేశారన్నారు. ఆయన చేసిన అనేక ఉద్యమాలను ప్రజలకు మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి, సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు, అధ్యక్షులు కె.దుర్గారావు, ఎస్‌కె.పేరు, సిహెచ్.శ్రీను నాగేశ్వరావు, నజీముద్దీన్, సామిరెడ్డి పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత, స్వాతంత్ర్య సమరయోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు ఆదివారం మండలంలోని షేర్ మహమ్మద్ పేట, పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్, డి వి ఆర్ నగర్ లోని సుందరయ్య భవనంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ లో సిపిఎం పార్టీ పట్టణ మండల కార్యదర్శి సోమోజు నాగమణి, సుందరయ్య భవన్ లో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కోటా కృష్ణ, షేర్ మహమ్మద్ పేటలో సీనియర్ నాయకులు కాకానబోయిన లింగారావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ, మండల కార్యదర్శి సోమోదు నాగమణి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కోటా మాట్లాడారు. **తిరువూరు :** తిరువూరు సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ కార్యకర్త మాచిబోయిన లక్ష్మినారాయణ సుందర య్య చిత్ర పటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి, గుళ్లపల్లి వెంకటరత్నం, పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్ర ప్రసాద్, ఆకుల రవి, సుందరయ్య విజ్ఞాన కేంద్రం కన్వీనర్ కడిమి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

బీసెంట్ రోడ్డులో నివాళులర్పిస్తున్న బాబూరావు, కాశీనాథ్

వీరులపాడులో...

పటమటలో...

నెహ్రూ బొమ్మ సెంటర్‌లో డి.వి.కృష్ణ నివాళులు (వన్‌టౌన్

మజ్జిగ పంపిణీ చేస్తూ... (వన్‌టౌన్)


గంపలగూడెంలో...

జగ్గయ్యపేటలో...

క్రీడాకారుడికి ఆర్థిక సాయం

లక్ష రూపాయల చెక్కు అందజేస్తున్న విక్కుర్తి శ్రీనివాస్

ప్రజాశక్తి-అవనిగడ్డ : మౌతాయ్ బాక్సింగ్ అంతర్జాతీయ క్రీడాకారుడు కొల్లాటి అశోక్ కుమార్ కు ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ లక్ష రూపాయల సహాయం అందజేశారు. అశోక్ కుమార్ థాయిలాండ్ లో మార్చి 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరిగిన అంతర్జాతీయ బాక్సింగ్ వరల్డ్ ఛాంపియన్షిప్ లో అశోక్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించారు. ఆయన జూన్ నెల 19 నుండి 23 వరకు జరిగే వరల్డ్ ఛాంపియన్షిప్ లో పాల్గొనవలసి ఉంది. అయితే అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఆ క్రీడాకారుడికి సహాయం అందకపో వడంతో దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో గుంటూరు జిల్లా నిజాంపట్నంకి చెందిన అశోక్ కుమార్ తల్లి నాగాయలంక మండలం ఎదురు మొండి జీవులకు చెందిన మహిళ కావడంతో ఆమె బంధువులు ఈ విషయాన్ని శ్రీనివాస్ దష్టికి తీసుకువెళ్లారు. ఆయన క్రీడల పట్ల ఉన్న ఆసక్తితో అశోక్ కుమార్ ను ప్రోత్సహించేందుకు రూ లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆదివారం శ్రీనివాస్ స్వగహం వద్ద అశోక్ కుమార్ ను శాలువా పూలదండ మెమొంటోతో సత్కరించడంతోపాటు రూ లక్షచెక్కును కూడా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటువంటి క్రీడాకారుడు దివిసీమకు సంబంధించిన వ్యక్తి కావడం ఎంతో ఆనందంగా ఉందని, అంతర్జాతీయ స్థాయిలో ఆయన సాధించిన బంగారు పథకం దివిసీమ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమన్నారు. అదేవిధంగా అమెరికాలో జరగబోయే ఛాంపియన్షిప్ లో కూడా విజయం సాధించి బంగారు పథకం సాధించడంతోపాటు ఒలంపిక్ పోటీలకు ఎంపిక కావాలని ఆశ భావం వ్యక్తం చేశారు. అదేవిధంగా తన మిత్ర బందంతో కూడా మరింత సాయం అందించేందుకు కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇకపై అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ క్రీడాకారులకు తన వంతు సాయం అందిస్తానని, ఇక్కడ వ్యాయామ ఉపాధ్యాయుల ద్వారా క్రీడాభివద్ధికి కషి చేస్తానని శ్రీనివాస్ హామీ ఇచ్చారు. వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా నాయకులు మత్తి హరి గోపాల్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ దివిసీమలో ఇటువంటి క్రీడాకారుడు ఉండటం తమకెంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కోసూరు పూర్ణచంద్రరావు, గరికపాటి మారుతి, ఏ పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు తమ్ము నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు జి ఎన్ బి గోపాల్, ఎస్ గంగాధర్, వి వెంకటేశ్వరరావు కే చందు, ఎస్ శ్రీకాంత్, బిపిఎల్ ప్రసాద్, పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీనివాసరావు విక్కు ర్తి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్, డీజిల్‌ను లూజుగా విక్రయించొద్దు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఎన్నికల ప్రక్రియ జూన్ 6 వ తేదీ ముగిసేంతవరకు పెట్రోల్ బంకు యాజమాన్యాలు లూజుగా పెట్రోల్ గానీ డీజీల్ గానీ విక్రయించరాదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో సాధారణ ఎన్నికలకు సంబంధించి వచ్చే నెల జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు కార్యక్రమం సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సురక్షితంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించే నిమిత్తం వచ్చే నెల 6వ తేదీ ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు పెట్రోల్ బంక్ యాజమాన్యాలు ఎట్టి పరిస్థితులలో లూజుగా సీసాలలో గాని, కాన్లలో గాని ఇతరత్రా విక్రయించ రాదని జిల్లా ఎన్నికల అధికారి ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులను జిల్లా పౌరసరఫరాల అధికారితో పాటు గుడివాడ, మచిలీ పట్నం, ఉయ్యూరు రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దారులు కచ్చితంగా అమలు అయ్యేలా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు .

ఎన్నికల కేసులపై త్వరగా చార్జిషీట్

- ఎస్‌పి అద్నాన్ నయీం అస్మి ఆదేశం

మాట్లాడుతున్న ఎస్‌పి నయీం అస్మి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులన్నీటిని త్వరితగతిన విచారణ పూర్తి చేసి, చార్జ్‌షీట్ దాఖలు చేయాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయ సమావేశ హాలులో ఆదివారం జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటినుండి ఎన్నికలు పూర్తయ్యే సమయం వరకు ఎలక్షన్ ఆధారితంగా నమోదైన ప్రతి ఒక్క కేసును క్షుణ్ణంగా పరిశీలించి, ఆ కేసు పై డిఎస్పి స్థాయి అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణ ఉండాలన్నారు. సాధ్యమైనంతవరకు కేసులన్నీటి విచారణ త్వరగా పూర్తి చేయాలన్నారు. నేరానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా వారికి చట్ట ప్రకారం శిక్షపడేలా చేయడంలో ప్రతి ఒక్కరు ప్రత్యేక భూమిక పోషించాలని ఆదేశించారు. అలాగే అందరి సహకారంతో ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేశామని, అలాగే 4న జరగబోవు కౌంటింగ్ లో కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా ప్రతిఒక్కరు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వెంకటేశ్వర రావు , ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్ వి డి ప్రసాద్, డీఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సేవలో బ్యాంక్ జిఎం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సప్తగిరి గ్రామీణ బ్యాంక్ జిఎం దేవరాజ్ ప్రభహారన్ ఆదివారం సాయంత్రం దర్శించుకున్నారు. నాగపుట్టలో పాలు పోసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వారిచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శేష వస్త్రంతో సన్మానించి ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట విజయవాడ ఆర్ ఎం బ్రహ్మయ్య, గుడివాడ ఆర్ఎం జి.ఎం. విప్రసాద్, మోపిదేవి బిఎం సిహెచ్, అనంత, బ్యాంక్ సిబ్బంది గరికపాటి అరుణ్ కుమార్ ఉన్నారు.

కొనసాగుతున్న వేసవి శిక్షణా శిబిరాలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : దేశ చరిత్ర, సంస్కతి సంప్రదాయాలపై చిన్న నాటినుంచి అవగాహన కలిగిఉండాలని ప్రముఖ ఆచార్యులు పి. హయగ్రీవ రాఘవ అన్నారు. ఉయ్యూరు శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా ఆదివారం విద్యార్థులకు వేమన ప ద్యాలు, శ్లోకాలు నేర్పించారు. ఈసందర్భంగా దేశ సంస్కతి సంప్రదాయాల గురించి వివరించి అవగాహన కల్పించారు. గ్రంథాలయాల వల్ల ప్రయోజనాలు తెలియజేసి పుస్త పఠనం అలవాటుగా చేసుకోవాలన్నారు. శిక్షణ శిభిరం ఉద్దేశాన్ని శాఖా గ్రంథాలయ అ ధికారి రమణి తెలియజేశారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ శాఖ గ్రంథాలయం గుడ్లవల్లేరు లో ఆదివారం వేసవి విజ్ఞానం శిబిరాన్ని నిర్వహించినట్లు గ్రంథాల అధికారిని టి వాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులకు పుస్తక పఠనం, పుస్తక సమీక్ష కథలు చదివించడం, డ్రాయింగ్ , క్రాఫ్ట్ వర్క్, డ్యాన్స్, యోగ, ఆటలు, పాటలు నేర్పించారు. జూన్ 6వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని, చివరి రోజు విజేతులకు బహుమతులు అందిస్తామని తెలిపారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహం

నగదు అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-పమిడిముక్కల : పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన అయినంపూడి గ్రామ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందించినట్లు శ్రీకష్ణదేవరాయ రాష్ట్ర అధ్యక్షులు కొల్లి వెంకట ప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని అయినంపూడిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన లక్ష్మీ ప్రియాంకకు 5000 రూపాయలు, మోహన్ అనుకు 3000 రూపాయలు అందజేశారు. అయినంపూడి గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చారని మరిన్ని ఉన్నత శిఖరాలకు వెళ్లానని ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏనుగ బేబీ, ఎస్ఐ శ్రీనివాస్, సేలం మురళి, సేలం రమేష్ పాల్గొన్నారు.

ప్రమాదాలు జరగకుండా చర్యలు

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం పాపవినాశనం గ్రామం వద్ద కరకట్టపై ఇటీవల భారీగా ఇసుక లోడు టిప్పర్లు వెళ్లినప్పుడు రహదారిపై ఇసుక పడి కొద్ది రోజులుగా వర్షం కురుస్తుండడంతో పలువురు ద్విచక్ర వాహనదారులు పడిపోయిన సంఘటనలు జరుగుతున్నాయి. ఆదివారం కూడా ఇదే పరిస్థితి నెలకొని ఇద్దరు పడిపోయారు. ఈ విషయాన్ని గమనించిన పాపవినాశనం గ్రామ యువకులు స్పందించి ట్రాక్టర్ సహాయంతో పేరుకుపోయిన ఇసుక మేటలను యంత్ర సహాయంతో తొలగించారు. ప్రమాదాలు జరగకుండా గ్రామ యువత చూపిన చొరవపట్ల గ్రామస్తులు, పలువురు వాహనదారులు వారికి అభినందనలు తెలిపారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలంలోని సాతులూరు గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను ఎంపీపీ వెలివెల చిన్నబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాతులూరు మాజీ సర్పంచ్ చోడవరపు రాధాకష్ణ, బోడవుల గాంధీ, నాయకులు పాల్గొన్నారు. మొద టిగా పెద్ద తుమ్మిడి, చెన్నూరు జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ టోర్నమెంట్ కి మొదటి బహుమతిగా పెడన నియోజవర్గ ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి ఉప్పల రాము 20 వేల రూపాయలు, రెండో బహుమతిగా చిన్న బాబు పది వేల రూపాయలు, మూడో బహుమతిగా చోడవరపు రాధాకష్ణ ఐదు వేల రూపాయలు అందించారు.

కొనకళ్లకు పరామర్శ

ప్రజాశక్తి-చల్లపల్లి : ఇటీవల స్వల్ప గుండెపోటుకు గురై చికిత్స పొందుతు కోలుకుంటున్న మచిలీపట్నం మాజీ ఎంపీ, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు, అవనిగడ్డ నియోజకవర్గ ఇన్చార్జ్ కొనకళ్ళ నారాయణరావును చల్లపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, టీడీపీ నాయకురాలు కట్టా పద్మావతి ఆదివారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య యోగక్షేమాలు గూర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

రహదారికి మరమ్మతులు నిర్వహించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : సమస్యాత్మక రహదారి మరమ్మతులు సక్రమంగా నిర్వహించాలని నివాసి తులు డిమాండ్ చేశారు. చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు రామా నగరం నుంచి ఘంట సాల మండలం దేవరకోట వెళ్లే రోడ్డులో చేపట్టిన మరమ్మతులు సక్రమంగా జరగట్లేదని నివాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షానికి ఈ రోడ్డు తటాకంలా మారుతుందని ఆ ప్రాంత వాసులు తెలిపారు. వర్షాలు కురిసిన ప్రతిసారి తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని విచారం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో ఈ రహదారి వెంట ప్రయాణం నరకానికి మార్గమని ద్విచక్ర వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. రోడ్డు కిరివైపులో ఉన్న ప్రాంతవాసులు పిల్లలు బడికి పంపేందుకు భయపడుతున్నాను. ఈ రహదారిలో ప్రమాదం ఏ రూపంలో ముంచుకొస్తుందని భయపడుతున్నారు. కావున తక్షణమే ఈ మరమ్మత్తులు సక్రమంగా నిర్వహించి సమస్య పునరావతం కాకుండా అధికారులు శ్రద్ధ వహించాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

సుందరయ్యకు నివాళి

ప్రజాశక్తి ఘంటసాల : దక్షిణ భారత కమ్యూనిస్ట్ పార్టీ నిర్మాత పుచలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సభ ఘంటసాలలో సిపిఎం మండల కార్యదర్శి మేడంకి వెంకటేశ్వరావు అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాకా రామచంద్ర రావు, వెనిగల్ల నాగమణి, గోరుముచ్చు వెంకటేశ్వరావు, మువ్వల బాలనగేశ్వరావు, వెంగళి ఏడుకొండలు, తదితరులు పాల్గొని సుందరయ్యకి జోహార్లు అర్పించారు.

రసాయన రహిత ఉత్పత్తులే లక్ష్యం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

రసాయన రహిత వ్యవసాయం సాధించడమే ఇనేరా ఉత్పత్తుల లక్ష్యమని ఆర్ అండ్ డి బయోసైన్స్ సంస్థ ఇనేరా ఫౌండర్ ఖురేషి అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. సుస్థిరమైన వ్యవసాయ బయో ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయ పరివర్తనకు మద్దతును అందిస్తారన్నారు. ఇనేరా ఉత్పత్తులు ఎప్పటికపుడు అవసరాలకు అనుగునంగా మార్పు చేస్తూ రూపొందిస్తారన్నారు. సంస్థ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎం.ఎస్.దోనీని ఎంపికచేసినట్లు తెలిపారు. సేంద్రియ ఉత్పత్తులకు పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్ కారణంగా ఉత్పత్తులను అందిస్తున్నామని పేర్కొన్నారు. బయో ఇన్‌పుట్‌లను ప్రోత్సహించడం ద్వారా రైతులకు ఆర్థిక సహాయాన్ని అందించడమే లక్ష్యంగా తమ సంస్థ ముందుకు వెళుతుందని తెలిపారు.

గ్రంథాలయంలోని పలు పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

చిత్రలేఖనం, ఆటల పోటీలు

ప్రజాశక్తి - తిరువూరు

తిరువూరు శాఖా గ్రంథాలయంలో ఆదివారం వేసవి శిక్షణా తరగతులలో విద్యార్థులకు చిత్రలేఖనం, చదరంగం, డ్యాన్స్, పాటల పోటీలు నిర్వహించారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కందుల విజయకుమార్ చద రంగం, క్యారమ్స్ బోర్డులు, కాయిన్స్ వితరణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి పద్మావతి, ఉపాధ్యాయిని భరతకుమారి పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

అల్లర్లకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి - తిరువూరు :

సర్కిల్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరూ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎటువంటి గొడవలకు, అల్లర్లకు పాల్పడవద్దని, అట్టి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. తిరువూరు పోలీస్ స్టేషన్ లో ఆదివారం రౌడీ షీటర్స్‌తో అయన సమావేశం నిర్వహించారు. హెచ్చరించినా అదే వైఖరిని అవలంభిస్తే నగర బషిష్కరణకు గురవుతారని సిఐ తెలిపారు. ఈ కార్ర్యమంలో సర్కిల్ ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

మండలంలోని గౌరవరం గ్రామానికి చెందిన మహిళ ఈ నెల18వ తేదీ ఉదయం 11 గంటల నుండి కనిపించకుండా పోయినది. ఈమె ఎవరికైనా కనిపించిన యెడల 9440796465, 9154876220 సమాచారం ఇవ్వగలరని చిల్లకల్లు వి.సతీష్ తెలిపారు .

కంటి కేన్సర్‌పై అవగాహన

ఎల్‌విపిఇఐ ఆధ్వర్యంలో వైట్‌థాన్ వాక్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : రెటినోబ్లాస్టోమా అనే కంటి కేన్సర్‌పై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ (ఎల్వీపీఈఐ) ఆధ్వర్యంలో వైట్‌థాన్ వాక్ పేరుతో ఆదివారం నడక కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయవాడలోని కోడే వెంకటాద్రి చౌదరి క్యాంపస్, తాడిగడప వద్ద వైట్‌థాన్ వాక్‌ను జెండా ఊపి ఆ ఆసుపత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెటినోబ్లాస్టోమా అనే కంటి క్యాన్సర్ కు సంబంధించి అవగాహన కల్పించుటకు గత రెండు సంవత్సరాలుగా ప్రతి ఏడాది వైట్‌థాన్ పేరిట పరుగు/నడక (రన్నింగ్/వాక్) కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కంటి క్యాన్సర్ అత్యంత ఖరీదుతో దీర్ఘకాలం నిర్వర్తించవలసిన చికిత్స అని, ఈ 'వైటాథాన్' నడక ద్వారా సేకరించిన విరాళాలు రెటినోబ్లాస్టోమా చికిత్స అవసరమైన ఆర్థిక స్థితిలేని పిల్లలకు ఉచిత చికిత్స అందించేందుకు, ఈ వ్యాధిపై పరిశోధనలకు ఉపయోగిస్తున్నామన్నారు. 'వైటాథాన్' ద్వారా సేకరించిన నిధులు ఎల్విపిఈఐలో రెటినోబ్లాస్టోమా కంటి కేన్సర్‌తో బాధపడుతున్న 2000 పైబడిన పిల్లలకు చికిత్సకు వినియోగించనున్నామన్నారు. గత దశాబ్దంగా, ఎల్విపిఇఐ 2500కు పైగా రోగులకు చికిత్సనందించిందన్నారు. అందులో దాదాపు 60-65 శాతం ఉచితం అని, వార్షికంగా సంస్థ 150 నుంచి 200 కొత్త రెటినోబ్లాస్టోమా కేసులకు చికిత్స చేస్తుందన్నారు. అందులో 40 శాతం మంది తీవ్ర దశలలో 10

శాతం మంది చివరి దశలో ఉంటున్నారన్నారు. సాధారణంగా రెటినోబ్లాస్టోమా అనే కంటి క్యాన్సర్ 3 సంవత్సరాలలోపు వయసున్న పిల్లలను ఎక్కువగా ప్రభావితం చేస్తుందనీ, ఈ వ్యాధిని సకాలంలో గుర్తించటంలో జాప్యం సరైన చికిత్స అందకపోవటం వలన చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. రెటినోబ్లాస్టోమాను ముందుగానే గుర్తించి, చికిత్స చేస్తే, పిల్లల జీవితం, కాంతిని దష్టిని కాపాడవచ్చుని తెలిపారు. ఈ వైట్‌థాన్ వాక్ ఎల్.వి.ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వద్ద ప్రారంభించి 5 కి.మీ, 3 కి.మీ నడక కార్యక్రమం రెండు క్యాటగిరీలలో నిర్వహించారు.

62 ఏళ్ల వ్యక్తికి అరుదైన చికిత్స

ఫోలిక్యులర్ లింఫోమా స్టేజ్-4 చికిత్సలో విశేష విజయాన్ని సాధించిన ఎఓఐ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ :

కానూరులోని అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఏవోఐ), అత్యంత సవాలుతో కూడిన ఫోలిక్యులర్ లింఫోమా స్టేజ్-4తో ఇబ్బంది పడుతున్న 62 ఏళ్ల వ్యక్తికి విజయవంతంగా చికిత్సను చేసినట్లు ప్రముఖ వైద్యులు డాక్టర్ సాయి కృష్ణా కొల్లూరు తెలిపారు. కానూరులోని అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బరువు తగ్గడం గత ఆరు నెలలుగా తీవ్రమైన వెన్నునొప్పి వంటి సమస్యలతో అతను పలు హాస్పిటల్స్ తిరిగారని తెలిపారు. ప్రారంభంలో ఇతర ఆసుపత్రుల్లో పరీక్షలు చేసినప్పుడు, అతని పొత్తికడుపులో పలు పెద్ద లింప్ నోడ్స్ ఉన్నాయని గుర్తించినట్లు తెలిపారు. క్షయవ్యాధి ప్రోటోకాల్‌ల కింద అతనికి చికిత్స చేశారనీ అయినప్పటికీ, నిరంతర సమస్యల కారణంగా, డాక్టర్ సాయికృష్ణ కొల్లూరు వద్ద పరీక్ష చేయించుకోవటం కోసం ఏవోఐకు వచ్చారని తెలిపారు. సమగ్ర పరీక్షలతో పాటు బయాప్సీతో పెద్ద లింప్ నోడ్స్, ఎముక ప్రమేయంతో ఫోలిక్యులర్ లింఫోమా స్టేజ్-4 వున్నట్లు నిర్ధారించామని అన్నారు. ఏవోఐ మల్టీడిసిప్లినరీ, అధునాతన చికిత్సా విధానాలతో, ఆరు నెలల పాటు ఆరు సైకిల్స్ కీమోఇమ్యునోథెరపీ రోగి చేయించుకున్నాడన్నారు. చికిత్సకు రోగి ప్రతిస్పందన తమ అంచనాలను మించిపోయిందని మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సాయి కృష్ణ కొల్లూరు అన్నారు. వ్యక్తిగతీకరించిన సంరక్షణ, అత్యాధునిక చికిత్సలను అందించడంలో తమ బృందం అంకితభావం కారణంగా, కీమోథెరపీకి అద్భుతమైన ప్రతిస్పందన లభించిందని ఆయన తెలిపారు. గణనీయంగా లక్షణాల నుంచి ఉపశమనం కలగటంతో పాటు జీవన నాణ్యత కూడా మెరుగుపడిందని డాక్టర్ సాయి కృష్ణ పేర్కొన్నారు. ఈ సంక్లిష్ట కేసు విజయవంతమైన చికిత్స, అత్యున్నత స్థాయి కేన్సర్ సంరక్షణను అందించడంలో తమ స్థిరమైన నిబద్ధతను హైలైట్ చేస్తుందని ఏవోఐ ప్రాంతీయ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి వెల్లడించారు.

దాడిలో గాయపడిన బాలికకు అండగా...

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా మండలంలోని తిరుమలగిరిలో తెలుగుదేశం పార్టీ వారు వైసీపీ కార్యకర్తలపై అమానుషంగా దాడులు చేశారు. ఈ క్రమంలో పలువురు వైసిపి కార్యకర్తలు, మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. లాస్య (12 సం) అనే బాలికకు తలకు బలమైన గాయం అయింది. అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయిన ఆమెను వెంటనే విజయవాడలోని ఓ ప్రైవేట్ హాస్పిటలకు తరలించారు. వైద్యులు తలకు ఆపరేషన్ చేయాలని, దాదాపు

రూ. లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పడంతో బాలిక తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. విషయం తెలుసుకున్న జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు ఖర్చు మొత్తం తానే భరిస్తానని బాలిక తల్లిదండ్రులకు చెప్పడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు. బాలిక హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అవ్వడంతో విషయం తెలుసుకున్న ప్రసాద్ బాబు ఆదివారంం లాస్యను పరామర్శించి ధైర్యం చెప్పారు.

ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా జల్లులు

ప్రజాశక్తి కంచికచర్ల : ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం జల్లులు కురిశాయు. వారం రోజులుగా జల్లులు కురుస్తండటంతో వాతావరణం చల్లబడినట్లయుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది రోహిణి కార్తెకు ముందే జల్లులు కురుస్తండటంతో మే నెల రెండో వారం వరకు ఎండ తీవ్రతకు అల్లాడిన ప్రజలకు ఉపశమనం పొందారు. ఈ నెల 22 న బంగళాఖాతం వాయుగుండం ఏర్పడి అల్పపీడనంగా మారి తర్వాత నాలుగు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటన చేయటంతో ఈ ఏడాది రోహిణి ప్రభావం అఅంతగా ఉండని ప్రజలు అంటున్నారు. ఆదివారం మధ్యాహ్నం వరకు ఉక్కపోయగా, 2 గంటల తర్వాత చల్లటి ఈదురు గాలులు వీశాయి. తర్వాత పలుచోట్ల భారీ వర్షం, కొన్నిచోట్ల చిరుజల్లులు కురిశాయి.

కొవ్వొత్తుల ప్రదర్శన....

ఎయిడ్స్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి - తిరువూరు : అంతర్జాతీయ ఎయిడ్స్ స్మారక దినోత్సవాన్ని తిరువూరు మండలం, మల్లేల సచివాలయం ఆధ్వర్యంలో మహిళలు గ్రామంలో ఆదివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ మహమ్మారిని తరమికొట్టాలని, ఎయిడ్స్ ప్రాణాత్మక వ్యాధని, పరాయివ్యక్తులతో గానీ, మహిళలతో గానీ శారీరక సంబంధాలు కొనసాగించొద్దని తదితర నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సుందరరావు, క్లస్టర్ లింక్ వర్కర్ సరిత తదితరులు పాల్గొన్నారు.

అమెజాన్ గ్లోబల్ బిజినెస్ సీజన్ ప్రారంభం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ

వినియోగదారుల ఉత్పత్తుల రంగంలో స్టార్టప్‌ల కోసం గ్లోబల్ బిజినెస్‌లో భాగంగా అమెజాన్ సరికొత్త ప్రక్రియను ప్రారంభించినట్లు అమెజాన్ గ్లోబల్ ట్రేడ్ డైరెక్టర్ భూపేష్ తెలిపారు. నగరంలోని అమెజార్ స్టోర్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన వివరాలను తెలియచేశారు. భారతీయ బ్రాండ్లకు ఈ - కామర్స్ ఎగుమతులను ఉపయోగించి కస్టమర్లకు సేవలను అందించాలనే ఉద్దేశంతోనే గ్లోబల్ బిజినెస్ రంగంలోని అడుగుపెడుతున్నట్లు తెలిపారు. ఈబిజినెస్ రంగంలో అన్ని రకాలైన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కలిగించే విధంగా తమ సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. రానున్న కాలంలో కూడా మార్కెటింగ్ సౌకర్యం విస్తృతం చేయాలనే ఉద్దేశంతో ప్రొఫైల్ నాల్గవ సీజన్‌ఋ అమెజాన్ ప్రారంభించినట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.